క్లుప్తంగా

ఆరు గ్యారంటీ స్కీంలను అమలు చేయాలి

తుర్కపల్లి: కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలను వెంటనే అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లె కృష్ణ అన్నారు. సోమవారం సీపీఐ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇబ్రహీంపూర్, మల్కలపల్లి, మాధాపూర్, తుర్కపల్లి గ్రామాల్లో నెలకొన్న పోడు, అసైండ్ భూముల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బండి జంగమ్మ, సీపీఐ మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య, గుంటిపల్లి సత్తయ్య, భగవంత్, భూమయ్య, రాములు, రాములు, నర్సింహ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

పాఠశాలలో తనిఖీలు

మోత్కూరు : ఉన్నతి కార్యక్రమంలో భాగంగా మోత్కూరు మండలంలోని పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా అధికారుల బృందం సోమవారం తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా వారు వివిధ రికార్డులను, పాఠశాల పరిసరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీనివాస్, మండల నోడల్ ఆఫీసర్ గోపాల్‌రెడ్డి, సీఎంకో పెసర లింగారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు అగ్గిరాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని కర్మెల్ బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు కె.సైమన్, పాస్టర్లు విజయరాజు, పరంజ్యోతి, పాల్ తదితరులు పాల్గొన్నారు.

డిపో మేనేజర్‌కు వినతి

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామం మీదుగా గతంలో నడిచిన వేములకొండ-హైదరాబాద్, పోచంపల్లి బస్సులను పునరుద్ధరించాలని కోరుతూ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు సోమవారం నార్కట్‌పల్లి డిపో మేనేజర్‌కు వెంకటమ్మ, సూపరింటెండెంట్ నర్సింహకు వినతిపత్రం అందజేశారు. ఆయనవెంట ఉప సర్పంచ్ దాసిరెడ్డి శ్రవన్‌కుమార్‌రెడ్డి, ఏళ్ల సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసిన నాయకులు

మోత్కూరు : రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.సమీర్, పురుగుల నర్సింహ, ఎండీ ఖలీల్, జానీ, ప్రకాష్‌రెడ్డి, బిక్షపాటి నరేష్‌రెడ్డి, సోమలింగాచారి, జావేద్ పాల్గొన్నారు.

మంత్రి తుమ్మల నాగేశ్వరావును కలిసిన చేనేత కార్మికులు

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన చేనేత, పవర్‌లూమ్ కార్మికులు సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరావును కలిశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, నాయకులు బింగి రమేష్‌లు చేనేత వస్త్రాలతో సత్కరించారు. చేనేత సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంజి పాండు పాల్గొన్నారు.

శాంతి సద్భావన యాత్ర

ఆలేరురూరల్ : వందేవిశ్వమాతరం పేరుతో చిగురుమళ్ల శ్రీనివాస్ నిర్వహిస్తున్న శాంతి సద్భావన యాత్రలో భాగంగా సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీరామకృష్ణ విద్యాలయంలో విద్యార్థులతో అమ్మ, నాన్న, గురువు శతక పద్యార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బండి రాజుల శంకర్, వైస్ ప్రిన్సిపల్ రమేష్, సిద్దులు, భీమేష్, జయమ్మ, వాణిశ్రీ, పరమేశ్వరి, అన్నపూర్ణ, ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

వెదజల్లే పద్ధతిలో అధిక లాభాలు

గుండాల : వరిసాగులో వెదజల్లే పద్ధతిలో అధిక లాభాలు ఉంటాయని ఏరువాక కేంద్రం భువనగిరి జిల్లా శాస్త్రవేత్త మధుశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలేరు ఏడీఏ బి.వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి ఎస్.లావణ్య, సర్పంచ్ బండారు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన

సంస్థాన్ నారాయణపురం: వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై సోమవారం గుడిమల్కాపురం గ్రామంలో డిజిటల్ స్క్రీన్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాములు, ఎంపీఓ నర్సింహ రావు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని పటేల్‌గుడెం, గుండ్లగుడెం గ్రామాల్లో సోమవారం కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞానప్రకాష్‌రావు, ఎంపీఓ సలీం, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ కార్యదర్శిని కలిసిన ఉపాధ్యాయులు

భువనగిరి : రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శిగా నియమితులైన బుర్రా వెంకటేశంను సోమవారం ప్రభుత్వ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులలు హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయననుకలిసిన వారిలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాసం ప్రభాకర్,ప్రధాన కార్యదర్శిమేరోజు బ్రహ్మచారి, యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షుడు పాశం కృష్ణమూర్తి ఉన్నారు.

అల్పాహారానికి నిధులు మంజూరు

- రూ.4.01లక్షలు విడుదల



ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం అల్పాహారం తింటున్న విద్యార్థినులు

భువనగిరి : ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న సీఎం అల్పాహార పథకానికి నిధులు మంజూరు అయ్యాయి. నిధుల మంజూరుతో గత ప్రభుత్వం హయంలో ప్రారంభించిన పథకం కొనసాగింపు పట్ల అనుమానాలు తీరాయి. ఈ పథకం ప్రారంభించిన నాటి నుంచి ఈ నెల 16వ తేదీ వరకు నిధులు మంజూరు కాలేదు. దీంతో ఈ పథకం అర్థాంతరంగా నిలిచిపోనుందని ప్రచారం జరిగింది. నిధులు మంజూరు కాకపోయినప్పటికీ వంట ఏజెన్సీలు ప్రధానోపాధ్యాయుల భరోసాతో పాఠశాల విద్యార్థులకు ఉదయం పూట రోజుకో రకం అల్పాహారం వడ్డిస్తున్నారు. ఈ పథకాన్ని మొదట నియోజకవర్గానికి ఒక పాఠశాలలో అక్టోబర్ 6వ తేదిన ప్రారంభించారు. ఇందులో ఆలేరు నియోజకవర్గంలో బొమ్మలరామారం మండలం మర్యాల, భువనగిరి నియోజకవర్గంలో వలిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు.

మంజూరైన నిధులు ఇలా..

జిల్లాలో ప్రస్తుతం 53 పాఠశాలల్లో సీఎం అల్పాహారం పథకం అమలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆయా పాఠశాలల్లో 3,119 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రతి ఒక్కో విద్యార్థి ఈ పథకం కింద రోజుకు రూ. 10.50లు ఖర్చు చేసి ఉప్మా, ఇడ్లీ తదతర వంటకాలను అందించాలని గత ప్రభుత్వం ఆదేశించింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాలలో మధ్యాహ్నం బోజన ఏజెన్సీలు నిర్వహిస్తున్నారు. వీరి ఈ పథకం నిర్వహణ ఖర్చులతో పాటు పని చేసినందుకు రూ. 2వేల చొప్పు ఇవ్వాలని అప్పట్లో నిర్ణయించారు. గత అక్టోబర్ నుంచి నిధుల కోసం ఎదురు చూసు వంట ఏజెన్సీలకు ఈ నెల 17న ప్రభుత్వం నిదులను మంజూరు చేసింది. ఇందులో జిల్లాకు అక్టోబర్, నవంబర్ మాసాలకు గాను రూ. 4,01,822లు మంజూరు అయ్యాయి.

రూ. 5.50 లక్షల మంజూరుకు ప్రతిపాదనలు

సీఎం అల్పాహారం పథకం జిల్లాలో 53 పాఠశాలల్లో అమలవుతోంది. అక్టోబర్, నవంబర్ నెలలకు సంబంధించి ప్రస్తుతం రూ.4 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఇంకా సుమారు రూ. 5 లక్షలకు పైగా నిధులు మంజూరు కావల్సి ఉంది. ఇందు కోసం ఉన్నత అధికారులకు ప్రతిపాదనలు పంపాం. మంజూరు అయిని నిధులను వంట ఏజేన్సీలకు అందజేసేందుకు చర్యలు తీసుకుంటాం.

– నారాయణరెడ్డి, డీఈఓ

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు : తుంగతుర్తి నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత సోమవారం తొలిసారిగా మండలానికి వచ్చిన సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలబోయిన లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ధర్మారంలో ఎడ్లబండిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని బిక్కేరు, మూసీ వాగు ప్రాంత గ్రామాల నుంచి ఇసుకను అక్రమంగా తరలించనీయమన్నారు. వ్యవసాయ రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడెం సంజీవ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర నాయకుడు ఇటికాల చిరంజీవి, ఎంపీటీసీ పెండెల భారతమ్మ, నాయకులు పాశం సత్యనారాయణ, చేడే చంద్రయ్య, బొమ్మగాని లక్ష్మయ్య,గూడెపు పాండు, పూలపల్లి సోమిరెడ్డి, గూడెపు నాగరాజు,బైరెడ్డి సందీప్‌రెడ్డి, బాలెంల సైదులు, బాలెంల రమేష్, చిత్తలూరి బాలు, చిత్తలూరి సోమన్న పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అడ్డగూడూరు : ఎండ్ల బండిపై ర్యాలీగా వస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మందుల సామేల్‌కు సన్మానం

మోత్కూరు : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను సోమవారం పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు పురుగుల నర్సింహ, మైనార్టీ సెల్ నాయకులు ఎండీ సమీర్, ఎండీ.జానీ, ఖలీల్, సోమలింగేశ్వరాచారి, ప్రకాష్‌రెడ్డి, నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అడ్డగూడూరు మండలంలోని ధర్మారం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే మందుల సామేల్‌ను సోమవారం మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు పోలినేని ఆనందమ్మ, గ్రంథాలయ కమిటీ వైస్ చైర్మన్ పోలినేని స్వామిరాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువా కప్పి సన్మానించారు.

ఆలేరును అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం) : ఆలేరును అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ సభలో పాల్గొని మాట్లాడారు. 1200 మంది యువకుల బలిదానాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ నాయకులు దోచుకున్నారని విమర్శించారు. ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. బునాదిగాని కాల్వను ప్రభుత్వ, సొంత నిధుల తోనూ పూర్తి చేసి సాగునీరు అందిస్తానన్నారు. రాబోయే ఎంపీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంటల డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మ, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు జన్నాయికోడె నగేష్, కందడి అనంతరెడ్డి, పోతగాని మల్లేశం గౌడ్, ఉప సర్పంచ్ నవ్య, ఉప్పల ముత్యాలు, ఉప్పలయ్య, ముద్దసాని సిద్దులు, కట్టెకోల హన్మంతు గౌడ్, మహేష్, నాగం లక్ష్మారెడ్డి, రాజమణి, జక్క దయాకర్‌రెడ్డి, మహేష్, యాదగిరి, పద్మారెడ్డి పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

బీర్ల ఐలయ్యకు సన్మానం

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను సోమవారం ట్రాన్స్‌కో జిల్లా ఎస్ ఈ. శ్రీనాథ్, డీఈ దంతూరి మల్లిఖార్జున్‌లు కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో ఏడీలు సూర్యానాయక్, బాలూనాయక్, ఏఈలు కె. ప్రభాకర్‌రెడ్డి, వినోద్‌కుమార్, సురేందర్, వెంకటేష్, సాయిదీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిసిన నాయకులు

బొమ్మలరామారం : ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యను సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు కలిశారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన ఆయనను పలువురు నాయకులు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిర్తి మల్లేష్, ఎంపీటీసీ ఏర్వ హేమంత్ రెడ్డి, సుధాకర్, మర్రి భగవంత రెడ్డి, మహాదేవుని రాజు, లింగం, కట్టా రాజు గౌడ్, యావపూర్ రాజు నాయక్ పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డికి సన్మానం



యాదగిరిగుట్ట : డీసీసీబీ చైర్మన్‌ను సన్మానిస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట: ఉత్తమ సహకార బ్యాంక్ అధ్యక్షుడిగా ఎంపికైన డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిని సోమవారం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆయనను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాటం రాజు, కౌన్సిలర్ తాళ్ళపల్లి నాగరాజు, ఆవుల మమత సాయి, బూడిద సురేందర్, నాయకులు పాండవుల భాస్కర్‌గౌడ్, గంగసాని నవీన్‌కుమార్, యాకూబ్, సంజీవ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: ఉత్తమ డీసీసీబీ చైర్మన్ అవార్డుకు ఎంపికైన గొంగిడి మహేందర్ రెడ్డిని సోమవారం మండలంలోని వంగపల్లి గ్రామంలో సహకార బ్యాంక్‌లో ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేపాక స్వామి, రేపాక మహేందర్, అచ్చిన కృష్ణ స్వామి, ఒగ్గు మల్లయ్య, కప్పల రాజేష్, రాజీవ్, యడవల్లి మహేష్, మల్లేష్, కందాల రంగారెడ్డి, పుల్లై నరేష్, భరత్ పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మన్‌ను కలిసిన నాయకులు

ఆలేరురూరల్ : జాతీయ ఉత్తమ సహకార బ్యాంకు అధ్యక్షుడిగా ఎంపికైన డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిని సోమవారం పలువురు బీఆర్ఎస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, గడ్డమీది రవీందర్, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, గుంటి మధుసుదన్‌రెడ్డి, ప్రశాంత్ పాల్గొన్నారు.

రాజాపేట : జాతీయ స్థాయిలో ఉత్తమ సహకార బ్యాంకు అధ్యక్షుడిగా ఎంపికైన డీసీసీబీ, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిని సోమవారం బీఆర్ఎస్ మండల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్రం నర్సింహులు. మహేంద్ర యువసేనా మండల అధ్యక్షుడు బిల్లకుదురు రాజు, గజ్జల రాజు, గౌటె శ్రీను పాల్గొన్నారు.

ఓటరు నమోదును పారదర్శకంగా నిర్వహించాలి

వలిగొండ : ఓటరు నమోదును పారదర్శకంగా నిర్వహించాలని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్‌ఓలకు ఓటరు నమోదుపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థలకు, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఓటరు మార్పు చేర్పుల ప్రక్రియను బీఎల్‌ఓలు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీఎల్‌ఓలకు ఓటు నమోదు, మార్పు, చేర్పులపై సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జాలాకుమారి మాట్లాడుతూ డబుల్ ఓట్లపై బీఎల్‌ఓలు గ్రామాల్లో విచారణ జరిపి ఈ నెల 20లోపు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డెప్యూటి తహసీల్దార్ షఫీయొద్దీన్, సీనియర్ అసిస్టెంట్ పాండు, ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి పాల్గొన్నారు.



వలిగొండ : సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని రాచకొండ అటవీ ప్రాంతంలోని శ్రీ స్వయంభు శంభులిగేశ్వర ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాచప్ప సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో..

రామన్నపేట : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి పాశురాలను పఠించారు. నగర సంకీర్తనలో భాగంగా భక్తిగీతాలు ఆలపిస్తూ అమ్మవారిని పల్లకిలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లవనం ఉపేందర్ పాల్గొన్నారు.

అంజనేయ స్వామి దేవాలయంలో..

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామంలో శ్రీ భక్తాంజనేయ ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిని అరటి పండ్లు, తమల పాకులతో అలంకరించారు. కార్యక్రమంలో పూజారి పారునంది లక్ష్మణమూర్తి, కమిటీ సభ్యులు నీలా వెంకటేషం, మన్నె వెంకటేష్, బాలగాని శ్రీనివాస్, బీసు రవి తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

బొమ్మలరామారం : మండలంలోని సోలిపేట్ గ్రామంలో శ్రీ హన్‌మాన్ ఆలయ పునర్నిర్మాణానికి రామలింగంపల్లి ఎంపీటీసీ ఏర్వ హేమంత్ రెడ్డి సోమవారం రూ.11 వేల విరాళం గా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూడూరు నవీన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మాందాల రామస్వామి, పూడురు బాల్ నర్సింహ, ఆంజనేయులు గౌడ్, గూడ సింహరెడ్డి, పోషం రెడ్డి, శ్రీను నాయక్ పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం

- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

చౌటుప్పల్ : ఉమ్మడి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా సోమవారం ఉమ్మడి జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనకు పార్టీ శ్రేణులు మండల పరిధిలోని దండు మల్కాపురం గ్రామం వద్ద ఘన స్వాగతం పలికారు. శ్రీ ఆంథోల్ మైసమ్మ దేవాయంలో ప్ర త్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో తాను చెప్పిన విధంగానే జిల్లాలో 11అసెంబ్లీ స్థానాలలో కాంగ్రెస్ విజయం సాధించిందన్నారు. కార్యకర్తలు కష్టపడి పనిచేసి నల్లగొండ అంటే కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అనే విషయాన్ని నిరూపించారన్నారు ప్రజలు, పార్టీ శ్రేణుల నమ్మకాన్ని వమ్ము చేయమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో పూర్తిగా అమలు చేస్తామన్నారు. తమ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి పనులు చేస్తుందో అందరూ చూస్తారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేళ్లు అవుతున్న ప్రజలకు నిజమైన తెలంగాణ మాత్రం ఈ నెల 3న వచ్చిందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకుంటామన్నారు. ఇందిరమ్మ రాజ్యం ఎలా ఉంటుందో ప్రజలకు చూపించే బాధ్యత తమపై ఉందన్నారు. ఉమ్మడి జిల్లా నుండి మంత్రులుగా ఉన్న తాము ఎమ్మెల్యేలందరినీ సమన్వయం చేసుకుంటూ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమాదేవి, డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెలగ సుజాత, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, నాయకులు పబ్బు రాజు, ఉబ్బు వెంకటయ్య, ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, సుర్వి నర్సింహ గౌడ్, రమేష్, సుర్కంటి వెంకట్ రెడ్డి, బోయ దేవేందర్, బాలరాజు, సందగళ్ల సతీష్, భాస్కర్, వెంకట్‌రెడ్డి, చెరుకు లింగస్వామి, ఎండీ.అబ్బాసియాబేగం, చంద్రకళ పాల్గొన్నారు.



ఆంథోల్‌మైసమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



ప్రజలు, పార్టీ శ్రేణులకు అభివాదం చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

మంత్రి కోమటిరెడ్డికి సన్మానం

రామన్నపేట : రాష్ట్ర రోడ్డు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కాంగ్రెస్ మండల నాయకులు సోమవారం ఆయనను కలిసి సన్మానించారు. కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు పున్న రమేష్, తాటిపాముల శేఖర్‌గౌడ్, గోదాసు భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



రామన్నపేట : రాస్తారోకో చేస్తున్న ఆటో కార్మికులు

భువనగిరిటౌన్ : మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో తమ జీవనోపాధిపై ప్రభావం పడిందని, ప్రతి నెలా రూ.10వేలు చెల్లించి ఆదుకోవాలని కోరుతూ ఆటో కార్మికులు సోమవారం కలెక్టరేట్ ఎదుట రాస్తారోకో చేశారు. వారికి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం ఆదుకోకపోతే ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. అనంతరం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు నిరసన ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, జిన్న నర్సింహ, మట్టకుమార్, నరేష్, సత్యనారాయణ, బాలు, ఉపేందర్, పాండు, స్వామి, సుమన్, చంద్రయ్య,వెంకటేష్ మోసిన్ పాల్గొన్నారు.

రామన్నపేట : మహాలక్ష్మి పథకంతో ఉపాధి కోల్పోతున్న ఆటో కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగె సోములు డిమాండ్ చేశారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వల్ల ఉపాధి కోల్పోతున్న తమను ఆదుకోవాలని కోరుతూ ఆటో కార్మికులు, సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. ప్రదర్శనగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, గన్నెబోయిన విజయభాస్కర్, బచ్చ రాములు, బందారపు శ్రీను, రాస వెంకటేశం, రాము, సోముల యాదయ్య, పోశయ్య, సామ గోపాల్‌రెడ్డి, నర్సింహ, మారగోని హరీష్, మోటె లక్ష్మన్, తెడ్డు మల్లేశం, నాగరాజు పలువురు ఆటో కార్మికులు తదతరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మహా పడిపూజ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో హరిహర పుత్ర అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప స్వామి మాలధారులు అత్యంత భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి 18 మెట్ల పడిపై కర్పూరం వెలిగించారు. అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వామి ప్రదీప్ శర్మ, మజ్జిగ మధుసూదన్‌రెడ్డి, రామలింగం, విజయ్‌కుమార్, సత్యనారాయణ, ఆరాని శేఖర్, బండా రాజేందర్‌ప్రసాద్, బి.లక్ష్మణాచారి, చంద్రశేఖర్, స్వాములు కనకరత్నం, శ్రీపతి, నాగరాజు, వీరభద్రయ్య, శివశంకర్, బద్దిశెట్టి సంతోష్, తాడూరి నరేందర్ పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామంలో సోమవారం అయ్యప్ప పడిపూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి రావుల రాజు, రాచర్ల రమేష్, దేవనక అంజయ్య, సుధగాని రాజు గౌడ్, రాంపల్లి చంద్రం గౌడ్, రాణా వెంకటేష్, మచ్చ నర్సింహ, గుట్ట అనిల్, తన్నీరు శ్రీనివాస్, కష్ణ గురు, జిన్న నర్సింహ, శివ శంకర్, కొండం ఉపేందర్, ఈదులకంటి కరుణాకర్, శివ, కొండల్ రెడ్డి, మురళీ తదితరులు పాల్గొన్నారు. అలాగే యువజన నాయకులు వెంకట్ రెడ్డి, సర్పంచ్ పిన్నం లత రాజు, ఎంపీటీసీ వుడుత శారద అంజనేయులు పాల్గొన్నారు.



మోత్కూరు : అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

శబరియాత్రకు బయలుదేరిన అయ్యప్ప మాలధారులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రం నుంచి సోమవారం పలువురు అయ్యప్ప భక్తులు శబరిమలై యాత్రకు బయలుదేరివెళ్లారు. అంతకుముందు స్థానిక అయ్యప్పస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఇరుముడి ధరించి శబరికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మెరుగు గోపాల్, వంగూరి కృష్ణ, తండ కిషన్, కొయ్యడ శ్రీనివాస్, బాలరాజు, శ్రీను, శివ, ప్రమోద్, స్వామి, చింటూ, రాజేశ్, సంపత్, విజయ్, శివ, ముఖేశ్ పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకాన్ని సవరించాలి

భువనగిరిటౌన్ : మహాలక్ష్మి పథకాన్ని ప్రభుత్వం సవరించాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఏఓ జగన్‌మోహన్‌ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్ మాట్లాడుతూ . తెల్ల రేషన్ కార్డు కలిగిన నిరుపేదల మహిళలకు, అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు కల్గిన పురుషులకు, కూడా ఉచిత ప్రయాణాన్ని కలిగించాలని అన్నారు. రూ. లక్ష రూపాయలు జీతం కలిగిన మహిళలకు ఈ పథకం నుంచి మినహాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు లింగస్వామి, వినోద్ యాదవ్, శ్రీను యాదవ్, సంజీవ, రాకేష్, శ్రీకాంత్, సాయి, నర్సింహా, తరుణ్ పాల్గొన్నారు.

నూలుపై 40 శాతం సబ్సిడీని కొనసాగించాలి

మోత్కూరు : నూలుపై 40 శాతం సబ్సిడీని కొనసాగించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. మండలంలోని పాలడుగు గ్రామంలో సోమవారం ఆయన చేనేత కార్మికుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు జెల్లా నామ్‌దేవ్, నాయకులు చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, జెల్లా సత్యనారాయణ, జెల్లా వెంకటయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం

భువనగిరి : పట్టణంలోని శ్రీ హరి హరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి హోమం, వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, 108కలిశాలతో అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడల లక్ష్మీమల్లికార్జున్, చెన్న గీతరాజు, శ్రీలత సతీష్‌గౌడ్, నాగమణిభాస్కర్, ఆలయ కమిటీ చైర్మన్ బెలిదే వెంకటేష్, అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సెక్రటరీ సత్యం, ఆర్గనైజ్ సెక్రటరీ ఇరుకుల్ల రామకృష్ణ,మాజీ చైర్మన్ ప్రభాకర్,సభ్యులు రాములు, వినోద్, రవీందర్, నాగరాజు పాల్గొన్నారు.

సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీలు

తుర్కపల్లి: మండలంలోని వాసాలమర్రిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి జిల్లా ఎస్‌జీఎఫ్ సాఫ్ట్ బాల్ అండర్ 14, 17 బాలబాలికల ఎంపిక పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలమణి, ఎస్టీఎఫ్ సెక్రటరీ స్టాలిన్‌బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు ముల్కనాగిరెడ్డి, రఘవీర్ సింగ్, మధు, పీడీ ధశరధరెడ్డి, బాలక్రిష్ణ, ఆర్, వీరేశం, తరుణ్, తరుణ్, అజయ్ పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లో ప్రసవం

భువనగిరి క్రైం : 108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవించింది. వివరాల ప్రకారం భువనగిరి మండలం ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన పసునాడు దుర్గకు పురిటి నొప్పులు రావడంతో 108వాహనంలో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ప్రసవించి మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డా క్షేమంగా ఉన్నారని మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆస్పత్రికి తరలించామని ఈఎంటీ శశికిరణ్, పైలెట్ మహేందర్ రెడ్డి తెలిపారు.

మూసీ ప్రక్షాళన చేయాలి

వలిగొండ : రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వ సహకారంతో మూసీ ప్రక్షాళనకు నిధులు మంజూరు చేయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ స్థానిక ఎమ్మెల్యేను కోరారు. సోమవారం వలిగొండలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత సర్కార్ మూసీని శుద్ధి చేస్తామని వాగ్దానాలు చేసి నెరవేర్చలేదన్నారు. నూతన ప్రభుత్వమైనా మూసీని ప్రక్షాళన చేయడంతో పాటు గోదావరి జలాలు అందించాలని కోరారు. అంతేకాకుండా నియోజకవర్గంలో సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాలరాజు, రాజయ్య, సిర్పంగి స్వామి, రాంచందర్, సత్తిరెడ్డి పాల్గొన్నారు.